## ధాన్యం కొనుగోళ్లకు పర్యవేక్షకులను నియమించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వినయ్‌కృష్ణారెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న వినయ్ కృష్ణారెడ్డి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9 : ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లు, ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యా, మండల ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కేటాయించిన మిల్లుల్లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రతి మిల్లుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఆన్‌లైన్ చేయడంలో జాప్యం జరిగితే రైతులకు పేమెంట్స్ చెల్లింపు ఆలస్యమవుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసి మిల్లులకు రవాణా చేయాలని, ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, తదితర పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కుటుంబ సర్వే ప్రక్రియపై మాట్లాడుతూ ఇంటింటి నుంచి ఎన్యుమరేటర్లు సేకరించిన డేటాను రహస్యంగా ఉంచాలని, సమాచారం బయటికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కలెక్టర్ రాహుల్‌శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో అవినాష్, డీఈవో రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ పాల్గొన్నారు.

## న్యాయ సేవలను సామాన్యుడికి చేరువ చేయాలి

**హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మీనారాయణ**

హైకోర్టు జడ్జికి మొక్క అందజేస్తున్న జిల్లా న్యాయమూర్తి

కృష్ణకాలనీ, నవంబర్ 9 : గ్రామీణ స్థాయిలో సామాన్యుడి గుమ్మం వద్దకు న్యాయ సేవలను తీసుకెళ్లాలని హైకోర్ట్ జడ్జి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అలిశెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. లీగల్ సర్వీసెస్ డేను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ఉచిత, సత్వర, సమాన న్యాయం అందించాలనే ఉద్దేశంతో న్యాయ సేవాధికార సంస్థలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. లోక్ అదాలత్‌ల నిర్వాహణ, రాజీ మార్గంలో కేసులను పరిష్కారం, న్యాయ అవగాహన కల్పించడంలో న్యాయ సేవాధికార సంస్థల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. సమావేశం అనంతరం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల జడ్జిలతో హై కోర్టు జడ్జి న్యాయ పరమైన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తులు నారాయణబాబు, ఎస్‌వీపీ సూర్యచంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, టీ కన్నయ్యలాల్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జాబిశెట్టి సౌఖ్య, ఓఎస్‌డీ బోనాల కిషన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ములుగు జిల్లాలో హైకోర్టు జడ్జి పర్యటన..**

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్ : రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీ నారాయణ శనివారం ములుగు జిల్లాలో పర్యటించారు. ముందుగా గట్టమ్మ దేవాలయం వద్ద గట్టమ్మకు పూజలు చేశారు. కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్‌లు న్యాయమూర్తికి సాదర స్వాగతం పలికి మొక్కలను అందించారు. అనంతరం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద కోర్టు భవనాల సముదాయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి జిల్లా కోర్టుకు చేరుకొని జాతీయ న్యాయ సేవా దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్డీవో వెంకటేశ్, డీఎస్పీ రవీందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్రగాని వినయ్‌కుమార్, న్యాయవాదులు, సిబ్బంది ఉన్నారు. అలాగే భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ హైకోర్టు న్యాయమూర్తిని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, తదితర అంశాలపై కలెక్టర్‌తో హైకోర్టు న్యాయమూర్తి చర్చించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

**WANTED**

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I GUNDAM RAMADEVI D/o GUNDAM MALLAIAH (Old Name) H. No. 25-8-1/B Bhavani Nagar, Kazipet, Dist: Hanumakonda Pincode-506003 TG, India has been changed my Name as VERAMALLA RAMADEVI W/o VERAMALLA RAJAGOPAL (New Name) for all future purposes.

**CHANGE OF NAME**

★I, THOTTE SHOBHA RANI W/o THOTTE RAVI Resident of Balaji Nagar, H.No- 25-11-286/2, Kazipet. Declare that I changed my name from THOTTE SHOBHA RANI to THOTTE RANI.
NTW-000

**TO-LET**

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి నిరసన వెల్లువ

- ఖండించిన 'దళిత బంధు' లబ్ధిదారులు
- దళితుల కోసం పోరాడే నాయకులను కాపాడుకుంటామని వెల్లడి

ఏటూరునాగారం : నిరసన వ్యక్తం చేస్తున్న దళిత బంధు లబ్ధిదారులు

గోవిందరావుపేట : మాట్లాడుతున్న నర్సింహానాయక్

ములుగురూరల్, నవంబర్ 9 : దళిత బంధు పథకం అమలు అయ్యేందుకు దళితుల కోసం పోరాడే ఏ పార్టీ నాయకులైనా కాపాడుకుంటామని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్ అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దుశ్చర్యను, ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత బంధు లబ్ధిదారుల తరుపున పోరాటం చేస్తున్న కౌశిక్‌రెడ్డి అరెస్టు సరికాదని అన్నారు. శాంతియుతంగా దరఖాస్తులను స్వీకరించేందుకు వచ్చిన ఎమ్మెల్యేను పోలీసులు నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2వ విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలే తప్పా ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని అన్నారు. ఇప్పటికైనా విడుతల వారీగా దళిత బంధు నిధులను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేశ్, సలహాదారు దర్శనాల సంజీవ ఉన్నారు.

**కౌశిక్‌రెడ్డిపై దాడి హేయనీయం**

ఏటూరునాగారం : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు జరిపిన దాడిపై దళిత బంధ సాధన కమిటీ అధ్యక్షుడు మాదిరి రాంబాబు ఖండించారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడుత అందజేయాలన్న కౌశిక్‌రెడ్డిపై ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా పోలీసులు కర్కశంగా వ్యవహరించడం హేయనీయమన్నారు. అస్వస్థతకు గురైన కౌశిక్‌రెడ్డి ఆరోగ్యంపై జాగ్రత, బాధ్యత, భద్రత పూర్తిగా ప్రభుత్వానిదేనన్నారు. అరెస్టు చేసిన దళిత బంధు లబ్ధిదారులను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు లబ్ధిదారులు కుమ్మరి చంద్రబాబు, వావిలాల ముత్తయ్య, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, పెంచికల లక్ష్మీనారాయణ, దేపాక శ్రీరాములు, వావిలాల కిశోర్, బోడ సారయ్య, బోడ శంకర్, ఎంపెల్లి రాజు, రాంనర్సయ్య, సాగర్ పాల్గొన్నారు.

**కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దాడి తగదు**

గోవిందరావుపేట : దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి లకావత్ నర్సింహానాయక్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై కక్షకట్టి దాడులు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్, రాజు, వస్రంనాయక్, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

## భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా హిందు

బాధ్యతలు స్వీకరిస్తున్న హిందు

కృష్ణకాలనీ, నవంబర్ 9: భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఆమంచ హిందు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ రెండు నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ దీర్ఘకాల సెలవుపై వెళ్లడంతో, పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్రను డీఎంగా నియమించగా ఇప్పటి వరకు పనిచేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ సిటీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్), ఏఎమ్ (టీ) విధులు నిర్వహిస్తున్న హిందుకు పదోన్నతి కల్పించి డీఎంగా బదిలీ చేయడంతో ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిపోలో ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్‌లో ఉందని, తన దృష్టికి వచ్చిందని త్వరలోనే వినియోగంలోకి తెస్తామన్నారు. అలాగే భూపాలపల్లి నుంచి శబరిమలైకి ప్రత్యేక బస్సులు నడిపిస్తామని తెలిపారు.

## రవీందర్‌కు ప్రతిభా పురస్కారం

చిట్యాల, నవంబర్ 9 : మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు భీష్మనగర్‌కు చెందిన కవి, రచయిత, చిత్రకళ ఆర్టిస్ట్ పుట్టకొక్కుల రవీందర్‌ను ప్రతిభా పురస్కారం వరించింది. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ప్రజాకవి కాళోజీ స్మారక జాతీయ స్థాయి కవితల పోటీలో పాల్గొని రవీందర్ తన గానాన్ని వినిపించారు. నిర్వాహకులు నాగబాల సురేశ్, స్థాపక అధ్యక్షుడు టెలివిజన్ ఫెడరేషన్ సాధనాల వెంకటస్వామినాయుడు, నిర్వహణ చైర్మన్ మానశ్రీ మల్లిక, సినీ గేయ రచయిత ప్రేమ్‌రాజు చేతుల మీదుగా సన్మానం, ప్రతిభా పురస్కారం జరిగింది. పోటీలో రెండు తెలుగు రాష్ట్రాల కవులు పాల్గొని తమ కవిత గానాన్ని వినిపించారని తెలిపారు.

## 18లోగా పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9 : ఈ నెల 18వ తేదీ లోగా పదో తరగతి విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో ఎం రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి-2025లో జరిగే పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, సప్లిమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 18లోగా ఫీజు చెల్లించాలన్నారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్2, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 21వరకు హెచ్ఎంలు చెల్లించవచ్చన్నారు. ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజుతోపాటు రూ.60 అదనంగా కట్టాల్సి ఉంటుందన్నారు.

## ఆరు గ్యారెంటీలతో అంకెల గారడీ

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 9 : ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీ చేస్తున్నదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొమురంభీమ్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కులగణన పేరుతో మైదాన ప్రాంతాల నుంచి వలస వచ్చిన గిరిజనేతరులకు హక్కు కల్పించే విధంగా ఉందని అన్నారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనేతరులకు ఎలా హక్కు కల్పిస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తాటి భీమయ్య, మనోజ్, మకం భీమయ్య, తాటి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి

**ఒకరు గుండెపోటుతో, మరొకరు ఉరేసుకుని..**

ఏటూరునాగారం, నవంబర్ 9 : మండలకేంద్రంలో ఒకే కుటుంబంలో ఇద్దరు మృతిచెందారు. ఒకరు గుండెపోటుతో, మరొకరు ఉరేసుకున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మూడో వార్డుకు చెందిన ఎండీ అహ్మద్‌పాషా భార్య తహరా (55) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది. మధ్యాహ్నం వరకు ఇక్కడే కన్పించిన అహ్మద్‌పాషా తమ్ముడు అయూబ్ కుమారుడు యాకూబ్‌పాషా (27) ఆకులవారి ఘనపూర్‌లోని అత్తగారింటికి వెళ్లాడు. ఇంట్లో ఉరేసుకుని మృతి చెందాడు. సాయంత్రం ఆరు గంటలకు విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. అయితే అతని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

## దేశ సమైక్యతకు వన్ క్యాస్ట్, వన్ నేషన్ కావాలి

కృష్ణకాలనీ, నవంబర్ 9 : దేశంలో బీజేపీ ప్రభుత్వం వన్ నేషన్, వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని, దేశ ప్రజల సమైక్యతకు కావాల్సింది వన్ క్యాస్ట్, వన్ నేషన్ అని కుల వివక్షత పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందన్నారు.

## సమాచారం గోప్యంగా ఉంచుతాం

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9 : ఇంటింటి నుంచి ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సర్వే ప్రక్రియపై శనివారం సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయాలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులు, ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సర్వే కోసం జారీ చేసిన బుక్‌లెట్‌లో మొత్తం 56 అంశాలున్నాయని, ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి కచ్చితమైన సమాచారం సేకరించి నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేకాధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచనున్నట్లు చెప్పారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు, డీపీవో నారాయణరావు, డీఈవో రాజేందర్, మత్యశాఖ అధికారి అవినాష్, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు శైలజ, సునీత, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో 262 మంది కార్మికులు గైర్హాజరు

**జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 9 : సింగరేని భూపాలపల్లి ఏరియాలో 262 మంది గైర్హాజరు కార్మికులు ఉన్నారని జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో గైర్హాజరు ఉద్యోగుల కుటుంబాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థలో ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, పనిపై అనుభవం లేని వారికి శిక్షణ కూడా ఇప్పిస్తామన్నారు. ఈనెల 5 నుంచి కుటుంబ సభ్యులతో సహా వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో కౌన్సెలింగ్ ఇస్తున్నామని, గైర్హాజరు కార్మికులకు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలుంటే మెడికల్‌కు రెఫర్ చేయనున్నట్లు చెప్పారు. విధులకు గైర్హాజరైతే డిస్మిస్ చేసేలా సింగరేణి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 24 భూగర్భ గనులు, 18 ఓపెన్ కాస్ట్ గనులు, అనుబంధ విభాగాల్లో 41,013 మంది పనిచేస్తున్నారని, వీరిలో ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు 0 నుంచి 75 మస్టర్ల లోపు పనిచేసిన సుమారు 1,900 మందిని గుర్తించినట్లు తెలిపారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలో 262 మంది గైర్హాజరు కార్మికులు ఉన్నారని తెలిపారు. సంస్థలో ఉద్యోగిగా కొనసాగాలంటే వారానికి రెండు, 52 వారాల్లో 100 మస్టర్లు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందని, అండర్ గ్రౌండ్‌లో పనిచేసే ఉద్యోగి 190 మస్టర్లు, సర్ఫేస్ విభాగాల్లో 240 మస్టర్లు చేస్తే బోనస్, లాభాల వాటా, ఇతర సదుపాయాలు వర్తిస్తాయని జీఎం వివరించారు. అలాగే జీఎంను గణపురం మండలంలోని కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు జీఎంతో మాట్లాడుతూ భూ నిర్వాసితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, రైతులకు వెంటనే పరిహారం అందిచాలని కోరారు.

## భయంతో పారిపోయిన బాలిక అప్పగింత

బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్సై

ఏటూరునాగారం, నవంబర్ 9 : మండల కేంద్రంలో తప్పిపోయిన ఓ బాలికను పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై తాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగపేట మండలం తిమ్మంపేట పరిధిలోని ప్రాజెక్టునగర్ కాలనీకి చెందిన వట్టం సురేశ్, లక్ష్మీలు కూలి పని నిమిత్తం ఏటూరునాగారం వచ్చారు. గురువారం రాత్రి మద్యం మత్తులో వారు పెట్రోల్ బంక్ గొడవ పడ్డారు. వారి కుమార్తె వట్టం దేవిని కొట్టేందుకు వెళ్లగా భయపడి అక్కడి నుంచి పారిపోయింది. దారి తప్పి ఎటు వెళ్లాలో తెలియక అయోమయ స్థితిలో ఉండగా మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేశ్‌రావు అనే రైతు ఈ బాలికను గుర్తించి ఇంటికి తీసుకెళ్లాడు. శుక్రవారం ఉదయం నుంచి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో మూడు బృందాలు సీసీ కెమెరాల పుటేజీల సేకరణతో బాలికను గుర్తించినట్లు తెలిపారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా ప్రతిష్ఠాపన

ఏటూరునాగారం, నవంబర్ 9 : ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్దనే భారీ విగ్రహ ప్రతిష్ఠాపన చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్‌లు స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైజంక్షన్ వద్ద హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయాలని నాలుగేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల జాప్యం జరిగిందన్నారు. గ్రామ పెద్ద కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టాలని భావించగా కొందరు ఆదివాసీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో క్రాస్‌రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, నూతి రమేశ్, కాత యాదగిరి, పెండ్యాల సంతోష్, చిప్ప నాగరాజు, పర్వతాల ఎల్లయ్య, ఖలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**సర్వే ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి**

ములుగు రూరల్ : సర్వేను పరిశీలిస్తున్న ములుగు కలెక్టర్

గణపురం/ కృష్ణకాలనీ/ కాటారం/ మహాదేవపూర్/ ములుగురూరల్/ గోవిందరావుపేట/ మంగపేట/ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు)/వాజేడు, నవంబర్ 9: ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన గణపురం మండలకేంద్రంలోని కొత్తపల్లి, గోవిందరావుపేట మండలం పస్రాలో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్ల పనులు పూర్తయ్యాయా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా సర్వే చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. సర్వే చేసిన ఫాం లను కంప్యూటర్ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేపించాలన్నారు. అలాగే భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని రెడ్డికాలనీలో కలెక్టర్ రాహుల్‌శర్మ, ములుగు జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో కలెక్టర్ టీఎస్ దివాకర పర్యటించి సర్వేను పరిశీలించారు. కాటారం మండలకేంద్రంలో సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ సర్వేను పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లతో మాట్లాడి సర్వేలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహదేవపూర్ మండలంలో డీఎల్‌పీవో వీరభద్రయ్య పరిశీలించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, గణపురం తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, మున్సిపల్ ప్రత్యేకాధికారి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, కాటారం మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీరస్వామి, ములుగు అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ములుగు తహసీల్దార్ విజయ్‌భాస్కర్, గోవిందరావుపేట ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీవో శరత్ ఉన్నారు. మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో అదనపు కలెక్టర్ సంపత్‌కుమార్ పరిశీలించారు. మండల ప్రత్యేకాధికారి తుల రవి, ఎంపీడీవో భద్రు, ఎంపీవో కిశోర్‌కుమార్, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఏటూరునాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీవో కుమార్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని బీసీమర్రిగూడెం, చొక్కాల గ్రామాల్లో డీపీవో దేవరాజు పరిశీలించారు. డీఎల్‌పీవో మహ్మద్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీవో హనుమంతరావు పాల్గొన్నారు. వాజేడు మండలంలోని నాగారంలో డీపీవో ఒంటేరు దేవరాజ్ సర్వేను పరిశ